గ్రహస్థితి:

మేషంలో బుధ, శేషువులు; వృషభంలో సూర్యుడు; కన్యలో గురువు; తులలో రాహువు; ధనుస్సులో శని; కుజుడు 29 వ తేదీ ఉదయం వరకు కుంభంలో; తరువాత మీనంలో; శుక్రుడు 27 వ తేదీ నగల 1 గంట వరకు మీనంలో, తరువాత మేషంలో; చంద్రుడు సింహ, కన్య, తులలో

బంగారం ధర 27, 28 తేదీలలో పెరుగుతుంది.

వేరుసెనగపప్పు, నూనె ధరలు 29, 30, 31 తేదీలలో మండీ వచ్చే నూనెవలున్నవి.

* * * *

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈవారం లౌకిక వ్యవహారాలలో బాగా జయప్రదంగా ఉంటుంది. ఈ మూలకంగా స్థిరాస్తి నిలకడగా ధనదాయం వచ్చే కార్యాలు మొదలయినవి చేతిలోకి వస్తవి. సంఘంలో మాట నలుగురిలో పెరుగుతుంది. కుటుంబంలో పుణ్య కార్యాలు చేస్తారు. శుభకార్య ప్రయత్నాలు, శ్రమ లేకుండా కలిసి వస్తవి. అయితే అవి సరి అయిన రూపం పొందటానికి కొంత ఆలస్యం పట్టుతుంది. ఈ వారం ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండాలి. జాదూలపని కనబడే సాహసాలలో ప్రవేశించరాదు. ఉద్యోగ, వ్యాపారాలలో తోడగల కన్నా అభివృద్ధి కనబడుతుంది. 30 తేదీలలో ప్రయాణాలు; నగలు వాహనాలు కొనటం.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం శరీర స్వాస్థ్యం పరగా ఉండదు. శత్రువుల ఉపద్రవాలు ఏర్పడుతూ ఉంటవి. కన్న సౌకర్యాలను ఉపయోగించుకొని ప్రశాంతంగా ఉండలేరు. స్థిరాస్తి అభివృద్ధి, డబ్బు రాబడి పెంపుదల—వీటికి సంబంధించిన ఆలోచనలతో, చాల చికాకుగా ఉంటుంది. ఈ సంబంధంలో మూడు, నాలుగు ప్రయాణాలు కూడా జరుగుతవి. భాగస్తులను చేర్చుకొని, చేసే వ్యాపారాలవల్ల, యీ వారం అనుకూలత కలుగుతుంది. ఉద్యోగ సందర్భంలో స్థానం మార్పులు వస్తవి. వారాంతంలో తగాదాలు, మోసం మూలకంగా ధనహాని ఏర్పడకుండా చూచుకొనండి. 27, 28 తేదీలలో పుణ్య కార్యాలు, విందులు, వ్యవహారానుకూలత.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలం బాగా అనుకూలంగా ఉంది. శ్రమ లేకుండా, తృప్తికరంగా డబ్బు రాబడి ఉంటుంది. ఈ వారం బంధుమిత్రుల రాకపోకల తాకిడి యెక్కువ. శుభ కార్యాల ఆలోచనలు, యీవారం చాలా తృప్తికరంగా, కార్యరూపం పొందుతవి. ఈ వారం చివర రోజులలో అప్పుల సహాయం కోసం శ్రమతో దూరపు ప్రయాణాలు చేస్తారు. వ్యవహారం పరిష్కారం కోస్తారు. స్థిరాస్తిని వృద్ధి చేసుకొనటం, విలువ

R.S. DAYAL INK FACTORY
దయాల్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

CONCESSION Sale
సగం మంచి తక్కువ ధరకు
15 రోజులు మాత్రమే
ఒక్కొక్కటి 5వం.గ్యారంటీ
ఇర్మన్ అలారం Rs.18/-
సుపీరియర్ Rs.20/-
పాకెట్ వాచి Rs.12/-
సుపీరియర్ రేడియం Rs.15/-
No. 58 SIZE 10½"
5 జా. రోల్డుగోల్డు Rs.25/-
15 జా. రోల్డుగోల్డు Rs.40/-
No. 59 SIZE 9¾"
15 జా. వాటర్‌ప్రూఫ్ Rs.42/-
17 జా. వాటర్‌ప్రూఫ్ Rs.45/-
No. 60 SIZE 10½"
21 జా. వాటర్‌ప్రూఫ్ Rs.50/-
21 జా. రివర్ వాటర్‌ప్రూఫ్ Rs.55/-
కేటలాగు ఉచితము.
FREE INDIA WATCH Co.
PO. BAG No. 6724, CAL. 7

బాల్లి
మేదా మచ్చలు
వర్ణగత పళ్ళ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు కీటలాగు ఉచితము
జయరామ్ & కో (రజిస్టర్డు)
పసలపూడి (గోదావరి జిల్లా) రామచంద్రపురం పో.గా. తెలుగు

తారాబలం-చంద్రబలం

1958 మే 25 వ తేదీ ఆదివారంనుంచి మే 31 వ తేదీ శనివారంవరకు

నగల మన్ను వాహనాలు కొనటం చేస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో హెచ్చుదా, గొడవలు పెరుగుతవి. డబ్బు రాబడి కూడా కొంత పెరుగుతుంది. 27, 28 తేదీలలో అధికారులవల్ల అనుకూలత, శుభ కార్య నిర్వహణ.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారం కుటుంబంలోని నారి క్షేమారోగ్యాల విషయమై ఎక్కువ శ్రద్ధ వహించవలసి ఉంటుంది. అప్పులతో తగాదాలు వస్తవి. మీ సొత్తుకు నష్టం కలిగింది, మీతో తగాదాలాడుతారు. ఈ వారం విరోధ, విలాసాల కోసం విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది. ఈ రాశికి, యీ వారం మంచి యోగ కాలం. ఇళ్లు, భూములు, వాహనాలు మొదలైనవి సంపాదించటానికి. ఎంతో ప్రయత్నాలు చేయనక్కరలేకుండా పనులు నెరవేరుతవి. అధికారుల వల్ల నెరవేరవలసిన పనులు తేలికగా నెరవేరుతవి. దూరదేశ, నగరాల నుంచి విజయవార్తలు వింటారు. వృత్తి, ఉద్యోగాలలో, సుఖం, స్వస్థత ఏర్పడుతవి. 29, 30 తేదీలలో, పుణ్య కార్యాలు, వ్యాపార అనుకూలత.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం డబ్బును గురించి అంతగా చిక్కు ఉండదు గాని, కుటుంబంలో శాంతి తక్కువ. అందువల్ల మీకు స్థిమితం ఉండదు. మనస్సులో భయం, ఆందోళన పెరుగుతవి. విజ్ఞానంలేని మనుష్యులకు, మంచి మాటలు చెప్పలేం! తగాదాలు తెచ్చుకొంటారు. అధికారుల అనుకూలత బాగా ఏర్పడుతుంది. వ్యవహార సంబంధలు చాలా విజయవంతంగా ఉంటుంది. శరీరారోగ్యం, కొన్ని అసంతృప్తికరమైన మార్పులు వస్తవి. దగ్గు, శ్లేష్మం పెరుగుతవి. ఉద్యోగ వ్యాపారాలలో గత వారం కన్నా, యీ వారం అనుకూలంగా ఉంటుంది. 25, 26 తేదీలలో, కొత్తవారి స్నేహం ఏర్పడుతుంది. మృష్టాన్నం.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం ఆశాంతికరంగా ఉంటుంది. త్రిప్పట ఎక్కువ. అనుకొనని చిక్కులు ఏవేవో వచ్చి పడుతూ ఉంటవి. తరచు అప్పుల ధన, ప్రాణాలను గురించి ఆందోళన పడవలసిన సంఘటనలు జరుగుతూ ఉంటవి. ఈ వారం డబ్బు రాబడిలో లోటు ఉండదు. అయితే, స్థిరాస్తి సంపాదన ప్రయత్నం వంటి పెద్ద ఖర్చులు వచ్చి పడటంవల్ల ఎంత డబ్బు అయినా చాలనట్లుగా కనబడుతుంది. వారం ప్రారంభంలో పుణ్యకార్యాలు, అనంబంధమైన ప్రయాణాలు నెరవేరుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో బాగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. 27, 28 తేదీలలో డబ్బు రాబడి, మిత్రుల సహాయం, వ్యవహార అనుకూలత.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం డబ్బు రాబడి అంత జోరుగా ఉండదు. కాని, ఖర్చులు మాత్రం చాలా ఎక్కువగా పెరిగిపోతవి. ఇందువల్ల ప్రతి అడుగునా యిబ్బంది పడుతూ ఉండవలసి వస్తుంది. ఈ వారం అప్పుల శుభ, సంతోష కార్యాలు పిద్వారా నెరవేరుతవి. స్థిరాస్తి మీద, పాడి పశువుల మీద, డబ్బు ఖర్చు పెడతారు. ఈ వారం అంతా సాహస చర్యలలో దిగరాదు. వాహనాల వల్ల, ఆయుధాల వల్ల దెబ్బలు తగులకుండా జాగ్రత్త పడడం అవసరం. ఉద్యోగ, వ్యాపారాలలో యీ వారం రెండవ భాగంలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. 25, 26 తేదీలలో పాడుజన సహవాసం, ఉపకారకృత్యాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం పెద్ద శ్రమతో గొప్ప విజయాలు సాధిస్తారు. ఇందువల్ల యీ వారం ఇంతకు ముందు లేని మనశ్శాంతి ఏర్పడుతుంది. ఈ వారం డబ్బు విషయంలో చాలా చికాకుగా ఉంటుంది. ఇతరుల చేతి నుండి తప్పకుండా చేతికి వస్తవి అని నమ్మిఉన్న పెద్ద మొత్తాలకు అడ్డంకులు వస్తవి. అందువల్ల బాధ్యత గల పెద్ద ప్రయత్నాలు ఏవీ నెరవేర్చలేక పోతారు. వారం చివరి రోజులలో పేపే వ్యవహారాలు కొన్ని తల యెత్తుతవి. కాని, వాటివల్ల అశాంతి తప్ప నష్టం ఏమీ రాదు. వ్యాపార, ఉద్యోగాలలో గౌరవం, స్థిమితం పెరిగే సూచన లున్నవి. 26, 27 తేదీలలో అధికారుల సహాయంతో గౌరవం, ధనాదాయం, దూర దేశాల నుంచి విజయ వార్తలు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఎంతో జోరుగా సాగిన జీవితపు నడకలో ప్రస్తుతం కొంత మందగమనం ఏర్పడుతుంది. ఎంతటి భారమైన కార్యంలోనైనా సాహసంతో ముందుకు దూకే మీరు యిప్పుడు కొంత వెనకా ముందూ ఆలోచించుకొని అడుగు వెయ్యవలసి వస్తుంది. స్థిరాస్తిని అభివృద్ధిచేసే ప్రయత్నాలలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. అయినా, ప్రారంభించిన పనులు తొందరగా ఒక రూపానికి రావు. కోర్టు వ్యవహారాలలో యీ వారం అనుకూలత జరుగుతుంది. వృత్తిలో స్థితి పెరుగుతుంది. 29, 30 తేదీలలో త్రిప్పట, ముందు రాగల లాభానికి సూచనలు.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం విజయవంతమైన కాలం. చాలా ప్రశాంతంగా గడుస్తుంది. స్వశక్తిపైన విశ్వాసం పెరుగుతుంది. దానివల్లనే ఇతరుల ఆధారం, అవలంబనం లేకుండా జీవితంలో ముందుకు సాగిపో గలుగుతారు. ఈ వారం కుటుంబ పరిస్థితులలో చాలా నుంచి మార్పులు వస్తవి. కొన్నాళ్ల నుంచి దూర దూరంగా ఉంటూఉన్న బంధువులు కావలసిన సహాయం చెయ్యటానికి ముందుకు వస్తారు. శుభ, సంతోష కార్యాలు ఒక నిర్ణయానికి వస్తవి. వృత్తి, ఉద్యోగాలలో కూడా యీ వారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. 28, 29 తేదీలలో స్థిరాస్తి అభివృద్ధి, సంఘంలో గౌరవ మర్యాదలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం గ్రహబలం ఎక్కువ అనుకూలంగా ఉంది. రామవ్వట్లుగా కనబడిన చిక్కుల విషయంలో ముందుగానే జాగ్రత్త పడి స్థిమితానికి, శాంతికి భంగం రాకుండా చూచుకొన గలుగుతారు. ఈ వారంలోగా ఏర్పడిన గొప్ప సాహసాలవలన ఫలితాన్ని పొందగలుగుతారు. ఈ వారం చివర రోజులలో వ్యవహార సందర్భంగా ప్రయాణాలు చెయ్యవలసి వస్తుంది. శుభ, సంతోష కార్యాలు ఆలోచనలో కనబడే విషయంలో జాగ్రత్తగా వుండాలి. జాదూలపని కనబడే సాహసాలలో ప్రవేశించరాదు. ఉద్యోగ, వ్యాపారాలలో తోడగల కన్నా అభివృద్ధి కనబడుతుంది. 30 తేదీలలో ప్రయాణాలు; నగలు వాహనాలు కొనటం.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.]

ఎన్నో రోజుల నుంచి ఒక నిర్ణయానికి రాకుండా, ఒక దారి పట్టకుండా ఉంటున్న స్థిరాస్తి క్రయ విక్రయ ప్రయత్నాలు, డబ్బు రాబడికి సంబంధించిన చిక్కులు యిప్పుడు ఒక విధంగా అనుకూలంగా రూపొందుతవి. ఇతరుల వద్ద చిక్కిఉన్న డబ్బు క్రమంగా చేతికి వస్తుంది. శుభ, సంతోష కార్యాలను తృప్తికరంగా నిర్వహించ గలుగుతారు. కోర్టు, కచేరీ వ్యవహారాలలో స్వంభన ఏర్పడుతుంది. వృత్తి, వ్యాపారాలలో యీ వారం లోగడకన్నా అనుకూలంగా ఉంటుంది. 27, 28 తేదీలలో పుణ్య కార్యాలు, గౌరవ, ధనాభివృద్ధి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి, 147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14.

రూపవాణి

సినిమా థియేటర్ల చిక్కులు

క్రిందటి సంవత్సరంలో సినిమా థియేటర్ యజమానులు అంత చిక్కువగా చిక్కువడవలసిన అవశ్యకత ఏర్పడకపోవడం అదృష్టమే అని సినిమా థియేటర్ యజమానుల సంఘం తన నివేదికలో పేర్కొన్నప్పటికీ, ఈ సంవత్సరం అదే విధంగా భావించడానికి అవకాశం లేదు.

ఈ సంఘం తన పన్నెండవ వార్షిక నివేదికలో కొత్త సినిమా థియేటర్ల నిర్మాణానికి సర్వ సౌకర్యాలు కలిగించగలమని, సముదార వైఖరిని అనుసరించగలమని ప్రభుత్వం (బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం) సూచించినప్పటికీ నిజానికి భవన నిర్మాణానికి సంబంధించి, కంట్రోల్ చెయ్యబడుతున్న వస్తు సామగ్రి విడుదలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించనందున కొత్త థియేటర్ల నిర్మాణానికి అంగీకరించతాల మన్నట్లు పేర్కొంటున్నది.

దిగుమతుల విధానంలో ప్రభుత్వం చేసిన మార్పులు కూడా థియేటర్ల పరిస్థితిని క్లిష్టం చెయ్యగలవు. కార్యనులు, ప్రొజెక్టరులు, థియేటర్‌లకు కావలసిన యితర యంత్ర సామగ్రి దిగుమతిపై విధించబడిన నిర్బంధాలవల్లనే కాక, ముడి ఫిల్ము సరఫరా కోత కూడా థియేటర్ యజమానులకు యిబ్బంది కలిగించగలవు.

ముడి ఫిల్ము సరఫరాలో నిర్బంధాల ఫలితంగా, తగ్గింపు ఫలితంగా ప్రతీ చిత్రానికి మామూలుగా తయారు చేస్తూవుండే ప్రింట్ల సంఖ్య తగ్గిపోగలదు. కొత్త చిత్రాల సంఖ్య కూడా తగ్గిపోవడంతో థియేటర్లకు ఒకదాని వెనుక ఒకటి విడుదల చేసేఅవకాశం మృగ్యమై, రాబడి దిగజారిపోగలదు. ప్రింట సంఖ్య తక్కువ కావడంతో ఆ తక్కువ సంఖ్య కాపీలతో దేశంలో విస్తృతంగా ప్రదర్శింపజేయాలన్న తాపత్రయం హెచ్చగలదు. చిత్రాలను చూడకుండానే— అవి యింకా పెట్ల మీదకు వెళ్ళకుండానే కూడా థియేటర్లు అడ్వాన్సు లిచ్చి, పోటీలు పడవలసిన పరిస్థితి తప్పకపోవచ్చు. దీనివల్ల థియేటర్ యజమానులు నష్టపడడం తథ్యం.

అందరికంటె చిన్న పట్టణాలలో తక్కువ లాభానికి తృప్తిపడి ఎగ్జిబిషన్ వ్యాపారం చేసుకునే థియేటర్ యజమానులకు ఈ పరిస్థితి గట్టి దెబ్బ కాగలదు. ప్రభుత్వం, మున్సిపాలిటీల నగరాలలో థియేటర్ల దగ్గర చిత్రం విడుదలైన మొదటి రోజులలో కనిపించే "క్యూ"లు చూసి పన్నుల విధింపు కార్యక్రమాలు నిర్ణయించుకొనడానికి అలవాటు పడ్డవి. ఇవి చిన్న థియేటర్ యజమానుల సంగతిని గమనించడం అవసరం.

ఇంగ్లండ్‌లో సినిమా థియేటర్ యజమానులు చిక్కు పరిస్థితుల నెదుర్కొంటున్నపుడు స్వల్ప లాభాలు మిగిలే చిన్న పట్టణాల థియేటర్లకు పన్నుల తగ్గింపు సౌకర్యం కలిగించబడుతుంది.

థియేటర్ యజమానులు చిక్కుల వెదుర్కొంటున్నది ఒక్క బొంబాయిలోనే కాదు. మిగిలిన అన్ని రాష్ట్రాలలోను కూడా యిదే పరిస్థితి ఏర్పడి వున్నది. కనుక రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కూడా పాశ్చాత్య దేశాలలో వలెనే మన దేశంలో కూడా సినిమా థియేటర్ యజమానుల పరిస్థితిని గమనించి వారికి సౌకర్యాలు కలిగించడం యుక్తం.

—("స్క్రీన్" నుంచి)

52 మంది పోలీసులకు జైలు శిక్ష

ఉత్తర ప్రదేశ్‌లో నిరుడు జరిగిన సమ్మె సందర్భంలో

లక్నో, మే 22—ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పోలీసు శాఖకు చెందిన 52 మంది కాన్‌స్టేబుల్స్ చట్ట విరుద్ధమైన సభను ఏర్పాటు చేసినందుకు పోలీసు ఆక్టులోని 3 వ సెక్షన్‌కింద ప్రభుత్వోద్యోగులను అటకాయించినందుకు ఆ రోజు సాసాన్ జైలు శిక్షను జుడీషియల్ అధికారి ఎ. పి. జైస్వాల్ విధించారు.

విచారణ జైలులోనే జరుపబడింది.

వీరందరిని బాయిన్‌లు ఇవ్వగా వీరిని జిల్లా సెషన్స్ జడి విడుదల చేశారు.

గత అక్టోబర్‌లో పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్, సైన్ ప్రెసిడెంట్‌లుగా ఇతరులు ఇద్దరు ఎన్నుకొనబడిన సందర్భంలో కల్లోలం జరిగిన ఫలితంగా ఈ శిక్షలు విధించబడినవి. పోలీసు అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకొనడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సమ్మతించింది గాని ఇతరులు కార్యకర్తలుగా వుండడానికి అభ్యంతరం చెప్పింది. దీనితో పోలీసువారు సమ్మె చేయడం, వారిలో కొందరు నిరశన వ్రతాలు ప్రారంభించడం జరిగింది. పోలీసు లైన్‌ల ఎదురుగా నిరసన ప్రదర్శనం కూడా జరిపారు. అప్పుడు సాయుధ పోలీసు దళాలను ప్రభుత్వం పిలిపించి, సమ్మె చేస్తున్నవారిని అరెస్టు చేసింది. అప్పుడు అరెస్టు చేయబడిన వారికై పెట్టబడిన కేసులలో పై విధంగా తీర్పు చెప్పబడింది.

రాజభవన్‌లో అతిథి గృహ నిర్మాణం

హైదరాబాద్, మే 23—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్‌లోని రాజభవన్‌లో విడిగా అతిథి గృహ నిర్మాణానికిగాను 159 వేల రూపాయలను మంజూరుచేసింది. దీని నిర్మాణం ఆరు నెలలలో పూర్తి కాగలదని తలంచబడుతున్నది.

చిత్రజగతి

కలకత్తా టాప్ ఫిలిం వారు "కళామతి" అనే బెంగాలీ చిత్రం తయారుచేస్తున్నారు. దీనికి యిటీవల ప్రేలుడు ప్రమాదం సంభవించిన చినకుర్రి గని "బ్యాక్ గ్రౌండ్"గా ఎన్నుకున్నారు. దీనిని ఆ గని ప్రమాదంలో మరణించిన వారికి అంకితం యిస్తున్నారు. శ్రీ రామపాద చౌధురీ వ్రాసిన కథ ఈ చిత్రానికి మూలం.

* * * *

కలకత్తా నేషనల్ ఫిలిమ్స్ వారు 'షివార్' అనే చిత్రం నిర్మిస్తున్నారు. ఉత్తమ్ కుమార్ ప్రధాన భూమికధరిస్తున్న ఈ చిత్రంలోని కొన్ని సీనులు యుటీవల అస్సాంలో కజిరంగ అడవులలో మాత్ చెయ్యబడినవి.

* * * *

మద్రాసులో ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారు 'ఇల్లరికం' అనే చిత్రం తయారు చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ తాతినేని ప్రకాశరావు దర్శకుడు.

* * * *

అనుపమ ఫిలిమ్స్ వారు గిరిజ, శ్రీ జగ్గయ్య, రమణారెడ్డి, కుటుంబరావు మున్నగువారితో 'అత్తా ఒక యింటి కోడలే' అనే చిత్రం తయారు చేస్తున్నారు. చిత్రానికి శ్రీ తిలక్ దర్శకుడు.

* * * *

విజయా ప్రొడక్షన్స్ వారి 'అప్పుచేసి పప్పుకూడు' చిత్రం తయారవుతూ వుంది. శ్రీ ఎల్. వి. ప్రసాద్ డైరెక్టు చేస్తున్న ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రేలంగి, శ్రీమతి సావిత్రి, గిరిజ మున్నగు వారు నటిస్తున్నారు. శ్రీ రాజేశ్వరరావు సంగీత దర్శకుడు.

ఆదరణ ★

బాటల్లోనే విచారం ముంచుకొచ్చింది. ఈ సంఘటన జరిగి రెండుసంవత్సరాలు కావస్తూంది. అది ఒక విచిత్రమైన సంఘటన. లల్లిని మెడికల్ కోర్సు చదివించడానికి నరోజ ఎన్ని కష్టాలనుభవించిందీ వివరించడానికి కొన్ని గ్రంథములు వ్రాయవచ్చు. అన్ని కష్టాలనుభవించినా పాపం ఆమె కోర్కె తీరనిదై పోయింది. లల్లి ఇంటర్మీడియేట్ ఫస్టు క్లాసులో ప్యాసైంది. మెడికల్ కోర్సుంటే పడి చచ్చేది లల్లి. వాళ్లక్కను వేదించేది ఎప్పుడూ—ఎప్పుడు పంపిస్తావ్ విశాఖపట్టణానికి అంటూ. వాళ్లక్క కూడా తనకొచ్చే రెండు వందలలో కొంత మిగిల్చి ఒక వెయ్యి రూపాయలదాకా జమ చేయగలిగింది. ఆ వెయ్యి రూపాయలతో చక్కని ప్రారంభోత్సవం జరిగింది లల్లి మెడికల్ కోర్సుకు.

ఆ రోజునాకు బాగా జ్ఞాపకం. నేను, నరోజ, లల్లి కలకత్తా మెయిల్‌లో సీటుకోసం పోయినా రాత్రంతా నిద్రలేక, నిలబడి విశాఖపట్నం చేరగలిగాం. వెంటనే ఒక మంచి హోటల్లో గది తీసికొని స్నానపానాదులు ముగించుకొని, చక్కగా భోజనంచేసి కొంచెంసేపు నిద్రపోవాం. సాయంత్రం ఆరున్నరకు "ఎత్తుకు పైయెత్తు" సినిమా చూచి, లల్లి మెడికల్ కోర్సు విషయాలను చర్చించుకుంటూ నిద్రపోయాం.. ఉదయం ఆరుగంటలకే నిద్రలేచి దంతధావనం, స్నానం పూర్తిచేసికొని, లల్లి తన యిష్టప్రకారం తెప్పించి స్వయంగా వడ్డించి ఉప్మా, పూరీ పాటాటా, కాఫీలను ముగించుకొని పరిగ్గా ఎనిమిది గంటలకు మెడికల్ కాలేజి చేరగలిగాం. లల్లి అడ్మిషన్ చాలా తేలికగానే అయింది.

శ్రీ
ఇస్కా వసంతకుమార్
యం. ఏ.

పోస్టలు సౌకర్యాలు కూడా ఏర్పాటుచేసి, నరోజ, నేను లల్లిని వదలలేక వదలి వచ్చాం. మేము తిరిగి వస్తుంటే లల్లి చూచిన 'చూపు' నాకు యిప్పటికీ మనస్సులోనే మెదుల్తూ వుంది. మేము వెనుకకు తిరుగగానే లల్లి కండ్లను చెట్టతో తుడుచుకొంది. అదే నాకు అఖరి లల్లి దర్శనం. ఆ తరవాత నరోజ రెండు, మూడు సార్లు వెళ్లి చూచి వచ్చింది కాని నాకు వీళ్లేక పోలేదు.

నాకు నరోజకు ఎప్పుడూ లల్లి భవిష్యత్తును గురించే సంభాషణలు. వాళ్లిద్దరి అన్యోన్యతను రాగాలు తూస్తే, వాళ్లిద్దరు ఒక్క తల్లి బిడ్డలనుకుంటారు. కాని వాస్తవంలో లల్లి నరోజకేం గారు. నరోజ రహస్యంగా నాకు ఆ వృత్తాంతమంతా వివులంగా చెప్పింది. లల్లి ఒక అనాథ బాలిక. అంటే తల్లి తండ్రి చనిపోయారనికాథు. ఒక యువతి పెండ్లి కాకముందే యీ అమ్మాయిని కని తన గౌరవానికి భంగము కలుగకుండా విషం తిని మరణించింది. ఆ బిడ్డను అప్పుడు అధికారులు అనాథ శరణాలయానికి సమర్పించారు. ఒకనాడు నరోజ అనాథ శరణాలయానికి పోవడం తటస్థించింది. అదేమి చిత్రమో ఆ అమ్మాయిని చూడడంతోనే తనకు లేని కోరికను తీర్చుకోడానికి అవకాశం దొరకిందనిపించిందట. వెంటనే శరణాలయాధికారిని కోరిందట ఆ అమ్మాయిని పెంచుకోడానికి అనుమతి నివ్వమని. శరణాలయాధికారి వెంటనే సమ్మతించాడట. పువ్వుల్లో పెట్టి పెంచింది. లల్లికి నరోజ తెచ్చినపుడు పది సంవత్సరములు. బొద్దుగానూ, ముద్దుగానూ, ఆందంగా వుండేదట లల్లి. ఆ తర్వాత నరోజ ఉద్యోగంలో మార్పురావడం నేను చదివే కాలేజికి రావడం జరిగింది. ఆమె అక్కడకు రావడం మొదలు వారిద్దరితో నాకు పరిచయం కలిగింది. ఆ పరిచయం నరోజ పట్ల భక్తి, గౌరవములుగాను, లల్లి పట్ల ప్రేమాదరణములుగాను రూపొందాయి. లల్లిని ఒక్కరోజు చూడనిదే వుండగలిగే వాళ్లేగాదు.. లల్లిని చూడాలి, లల్లిచేత నాలుగు వడ్డించుకోవాలి. ఆ వడ్డింపులో తినబందారమూ లుండవచ్చును. లేక చీవాట్లు వుండవచ్చును. లేక రెండును వుండవచ్చును.

ఆటువంటి లల్లి మెడికల్ కోర్సు చదువుతుండగా ఒకనాడు తన స్నేహితురాండ్రతో కలిసి 'పిక్నిక్' వెళ్లందట సముద్ర తీరానికి. సాధారణంగా పెంకిపిల్లే అయినా, ఒంటరిగా ఆలోచించుకోవడమంటే లల్లి ఒక చెడ్డ నరదా. అలా ఒంటరిగా ఆలోచించుకోడానికి స్నేహితురాండ్రు పిలుస్తున్నా వినిపించుకోనక చాలా దూరంగా వెళ్లి ఒక రాయిమీద కూర్చొని చీర కుచ్చెళ్లు మోకాళ్లవరకు ఎత్తి సముద్రపు నీటిలో కాళ్లాడిస్తూ అనందిస్తున్నదటట.. మిగత స్నేహితురాండ్రంతా ఒకరు నాగేశ్వరరావు నటించిన "ప్రేమ సామ్రాజ్యం" సినిమా వెళ్లామంటే, యింకొకరు యన్. టి. రామారావు నటించిన "అందాల అప్సరస"కు వెళ్లామని దేనికి పోవడానికి నిర్ణయించుకోలేక వాదోపవాదాలు చేసికుంటున్నారట. ఇంతలో ఒక ఆర్తనాదం వినిపించిందట. అందరూ భయకంపితులై దిక్కులోచక అటు యిటు చూశారట.... యింతేముంది రాయిమీద కూర్చున్న లల్లి కనిపించలేదు. అంతే! అందరూ ఆ ప్రదేశానికి వెళ్లి చెతికారు, పిలిచారు. అంతా అయిపోయింది. లల్లిని తీసికెళ్లిన అలల సుడిగుండం గూడా చూపనట్లయిందట పిల్లనైపు. ఆ వెంటనే టెలిగ్రాం రావడం నేను, నరోజ వెళ్లడం జరిగింది. మరునటి రోజు ఒక మైలుదూరంలో ఒడ్డుచేరిన లల్లి మృత కళేబరాన్ని దహనం చేయించి ఏవారంలో తిరిగి వచ్చాం. ఆ రోజు మెడికల్ కాలేజి కూడా మూసేశారు లల్లి ఆత్మశాంతికై.

అప్పటినుండి నరోజ, నేను కలవడం అనేది కుదరలేదు. నరోజ అక్కడ వుండలేక గుంటూరుకు మార్పించుకొంది. నేను కూడా వుద్యోగంలో చేరాను. ఇప్పుడు బాపట్ల కొచ్చినందువలన ప్రక్కనే వున్న గుంటూరుకు తప్పక వెళ్లాలని పించి బయలుదేరాను నేనవి ఎండలకు కూడా భయపడక. "కాఫీ చల్లారిపోతూందని" నర్సరావుపేటనగానే యీ లోకంలోకి వచ్చి పడ్డాను. అంత వరకు నేను హోటల్లో కాఫీకి ఆర్డరిచ్చి యిలా ఆలోచిస్తున్నానని తెలియలేదు. త్వరత్వరగా చల్లారిన కాఫీ త్రాగేసి ఒక రిక్షా తీసికొని కాలేజికి వెళ్లాను గుంటూరు అడ్రసు తెలుసుకుందామని. ఒక పనివాడుంటే "ఇక్కడ నరోజ వుండేది ఎక్కడ" అన్నాను. "ఇప్పుడే చెప్తా"నంటూ లోపలికి వెళ్లి ఒక అమ్మాయిని తెలుపు కట్టుకొచ్చింది. ఆ అమ్మాయి కట్టు ఎగా దిగా చూచి త్వరత్వరగా పరుగెత్తినామె చల్లబడ్డట్టు నెమ్మదిగా నిలబడి "ఎవరండీ మీరు" అంది. "నేను నరోజ కొరకొచ్చానమ్మా" అన్నాను. "ఏ నరోజండీ" అంది మరల. "టీచర్ నరోజమ్మా" అన్నాను. "అలా చెప్పండి! నేనేమో అనుకొన్నాను" అంది మరల. "అదేమిటండీ ఏమో అనుకోవడం" అన్నాను. "క్షమించండి, మా వారు అనుకొన్నాను. అందుకనే అశ్రుతగా వచ్చాను" అంది. "అయితే, నన్ను క్షమించండి. నేను టీచర్ నరోజ కొరకొచ్చాను. ఆమె యింటి అడ్రసు కొంచెం దయతో తెలియపరచండి" అన్నాను. ఆమె నవిమనిషితో చెప్పి ఇల్లు చూపించమని పాతో పంపింది. నేను ఆమెకు థాంక్స్‌చెప్పి బయలుదేరాను.

ఆ మనిషి రెండు మూడు సందులు త్రిప్పి, ఒక మెయిన్ రోడ్డు దాటించి ఒక యింటి వరండాలోకి తీసికెళ్లింది. నన్నక్కడ నిలబెట్టి తలుపు తట్టి తీసిన తర్వాత లోపలి కెళ్లి ఒక కుర్చీ తెచ్చి వేసింది. కూర్చుండామా వద్దా అని ఆలోచిస్తుండగానే లోపలినుండి ఒక అమ్మాయి వచ్చి "కూర్చోండి" అంది మర్యాదగా. వయస్సు సుమారు పదహారేళ్లు వుంటుంది. ఎర్రగా, అందంగా వుంది. అంత పొట్టిగాదు, అంత పొడుగుగాదు, అంత లావుకాదు, అంత సన్నముగాదు. అందంగానే వుంది. నెమ్మదిగా కూర్చున్నాను. "నరోజమ్మగారు లేరు. యిప్పుడే వస్తారు" అంది. వనిమనిషితో ఏదో చెప్పి పంపేసింది. లోపలినుండి "హిందూ", "ఆంధ్రప్రభ"లు, "ఫిల్మ్‌ఫేర్" యింకా రెండు తెలుగు వార పత్రికలు తెచ్చి నా ముందు ఒక టేబిలు పెట్టి దానిపైన వేసింది "చదువుకొండంటూ." నేను "హిందూ" తిరుగవేయ సాగాను. ఇంతలో ఒక కప్పులో కాఫీ తీసికొనివచ్చి "తీసికోండి, కాఫీ" అంది ఆదరంతో. ఆ అమ్మాయి కాఫీ పట్టుకొన్న తీరు చూస్తే నాకు లల్లి జ్ఞప్తికొచ్చింది. లల్లిని పుట్టిస్తేనరి లోపలికెళ్లి కప్పులో పాగలు గక్కుతున్న కాఫీ తెచ్చి నాముందు పయ్యారంగా నిలబడేది "తీసికో" అని అజ్ఞాపిస్తూ.....కండ్లు తుడుచుకున్నాను చే తుమాలుతో. "ఏమయిందండీ" అంది ఆమె. "ఏమీ లేదండి. కంట్లోకి పొగ పోయినట్లుంది

జామ్-బక్
శమనపర్చి మాన్పును !

ఏలిక రాకిలోకల పాకే తడవాన తెంపు పెట్టి, పెందలకడ, అదికో పన్నుబడిన మచ్చలా అందమిరోకక ఓపడిన గంధి. కళ్ళమంటలు, తంగ్రీ కాళ్ళ కాళ్ళుబకు, రోగ ప్రతిక్రియల రాకిలోకల పాకంది. అందంగ పెంచు రాకిలోకల పాకంది. ఇదిలో ఇంక చదవ రకరకపు గజనుగు. దీనిలో అంతి గ్రామ్యల మూలెం తయారు గ్యారంటీ చేయబడింది.

కళ్ళ వాపు పోవాలంటే, కళ్ళ కొంపబ్బుకుంటే, కళ్ళపై — రాకిలోకల తడవాన పేరు పొందిన జామ్ మూలిక.

Zam-Buk
జామ్-బక్
మూలిక జామ్
మరియు
కొవధ క్రీమ్

జామ్ స్టోరులు వ్యాపారి అందరికిదగ్గర దొరుకును.
కులోక్ (అంతర్జాతీయ) ప్రైవేట్ లిమిటెడ్ కోసం
30 బట్టు : దాదా అండ్ కో., 86, నాయక్ వీధి, మద్రాసు—3.

ధర్మప్రదేశ్ ప్రభుత్వ ఆటవీశాఖ

కొత్త వేలం నోటీసు

ఏమూరు 15,000 మన అడుగుల రేకు, ఏగిన వగైరా జాతుల కలప మరియు మూరు జాతి ఎంక్రిక్టల్ పోల్సు 28—5—1958 వ తేదీన ఉదయం 8 గం.కు అవసరమైనచో మరుసటి దినములలో రాజమండ్రి గవర్నమెంటు టింబరు డిపోలో బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు ప్రతి ఒక జాబితకు రు. 500—0—0 ల ధరావతు కట్టవలెను. మిగత షరతులు శ్రీ జిల్లా ఫారెస్టు ఆఫీసర్ అట్టరు గోదావరి, రాజమండ్రి అతి ప్రాయవలెను. సం. ఇ. విశ్వేశ్వరుడు, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అట్టరు గోదావరి రాజమండ్రి, 20—5—53

కొంగుళూరు, మద్రాసు, హైదరాబాద్ పిలువు. క్షిష్టమైన మీ వ్యాధులను దిగువచోట్ల పిలిచి సంప్రదించండి.



కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రేమం వ్యాధిగాంచిన
నవరత్న
కల్ప
కవిపెట్టినవారు

కొంగుళూరు : (తిరుగు ప్రయాణంలో) ప్రతి నెల 25 తేదీ (సా. 4 గం. నుంచి 7-30 వరకు) మద్రాసు వుడ్‌లాండు హోటల్, 5, సంపంగి టాంకు రోడ్డు, ఫోన్: 2161.

మద్రాసు : (తిరుగు ప్రయాణంలో) ప్రతి నెల 26 తేదీ ఉ. 9—30 నుంచి మ. 12-30 వరకు, సా 4 గం. నుంచి 7—30 గం వరకు ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, టైలర్స్ రోడ్. ఫోన్: 86461.

హైదరాబాద్: (తిరుగు ప్రయాణములో) ప్రతి నెల 27 తేదీ ఉ. 9—30నుంచి మ. 12—30 గం. వరకు సా. 4 గం. నుంచి 7—30 గం. వరకు తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 5591.

ఆయుర్వేదం ప్రతిని కలుపుకొని అరిగేలిక వారి సలహా పొందండి.

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

నవరత్న-కల్ప

వారి మార్గదర్శకం

అతి తక్కువలు, నీలములు, కెంపులు, ముత్యములు, పచ్చలు, వగడములు, వైడూర్యములు మొదలైన నవరత్నములతో తయారు చేయబడిన మిశ్రమము.

శీఘ్ర నష్టభరితమైన వ్యాధులు ఏస్టులా, జీర్ణకాలు, రక్తం విషమిశ్రమట వగైరావ్యాధి, బోర్లి, ఉబ్బసం, బగ్గురాలకు, తదితర చిన్న పెద్ద రోగాలకు అమోఘం నివారిణి.

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు అద్భుతమైన ఔషధం ఇది యొక్కటే.

ఉచిత సమాచారాలకు వ్రాయండి:
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
-28

సంగ్రహ ప్రకటనలు

వేలము నోటీసు

శ్రీ సింహాచలందేవస్థానం పుట్టుకొప్పులు బంగారాలో 1—7—57 లగాయితు 31—5—58 తేదీ ఆదాయము యాత్రవాటాలు మొక్కుబడులు ద్వారా జమవచ్చిన రమారమి 8,000 పౌన్లు తూకం గల జత్తు పాడవు కురచలతో నిమిత్తం లేకుండా శ్రీ సింహాచలం దేవస్థానం ఆఫీసులో 10—6—58 తేది మ. 4 గంటలకు శ్రీ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే బహిరంగముగా వేలం వేయంచబడును. గాన కావలసిన వారు వచ్చి సదరు వేలంలో పాల్గొనవచ్చును.

వేలం షరతులు వగైరా విషయములు కావలసినవారు 15 న. పై. తపాలాబిళ్ల దిగువ చిరునామాకు వ్రాయవలెను:

ఎం. ఎల్. యస్. రాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సింహాచలం, వాల్తేరు, ఆర్. ఎస్., సా. ఇ. రైల్వే.

వ్యాసపీఠం

చరితార్థుల చరిత్రలు

నాగరికత మరి కొలాగ్యాంకోకం మానవత అంగలు వేసుకుంటూ ముందుకు నెడుతూ నెడుతూ ఒక్కసారిగా ఉపరి తీసుకొనలేక తుడిగలవడుతుంది. ఇక ముందుకు సాగలేనేమో అన్నంత నిరాశా నిస్పృహలతో నిలిచిపోయినట్లు కానవస్తుంది.

అలాంటి సమయంలో అనంత యోగ్రతాపథంలో మరుగుమాయం పొతైన మానవత, మహాద్వారంపై నడిపించగల మహాదాత్త వ్యక్తులు కైదండ ఇచ్చి నడిపించవలసి వస్తుంది.

అలాంటి సమయంలో జగత మహోదధిని తన సగా తనచగా పుట్టిన తనపి వెన్నెల ఒకానొక గొప్ప మనిషి, మహోదాత్త ప్రజ్ఞాధిని కల్పించి ఒక మహోత్కృష్టాన్ని చూపి ముందుకు నడిపించవలసి వస్తుంది.

తొలినాడు బుద్ధుడు జన్మ మానవతకు మరుభూములందు మరల్చి కరుణా తరంగితం చేసినాడు; మలినాడు మహోత్కృష్టమైన మానవ దౌర్బల్యాన్ని నిరాసకమైన పాత్రిక విరోధ మహోపాంత్ర ప్రయోగం చేసినాడు; అలవాటి కరుణామ, ఇలవాటి సత్యదీక్షమా సౌందర్య ప్రభావితం చేసి మనిషి గుండెలో మల్లెలు పూయించి మహర్షి అయినాడు రవీంద్రుడు.

మువ్వురూ మూడు తెలుగుల, మూడు పాదయాత్రలో మువ్వురు మోగించిన మహనీయులు. దవు దవ్వులనున్న శాంతి పొత్తాలను రివు రివ్వున ఆందుకోగల కాలిబాటలను చేసి, అవి రాచబాటలగు దాకా మేఘ గంభీర మేదుర స్వరంతో మానవతను ప్రబుద్ధం చేసినారు. మన చేలను మానవీయం చేసినారు.

ఒకరు ధర్మజీవి; ఒకరు కర్మజీవి; ఒకరు సౌందర్యజీవి. ధర్మపథంలో, కర్మపథంలో, సౌందర్యగవేషణతో తమ్ము తాము తెలుసుకొనుటతో, తమ్ము తాము తోతోలుసుండి పైపైకి వేదుకొనుటతో ఆగక, తోడిదారిని తొంగై విలువు తెత్తుటకు తోడ్కొనిపోవుటకై నిలిచి, పిలిచి, జాతి మనుషులను నిలుచుకున్నారు.

అదీ వారి గొప్పదనం.

అంత గొప్ప మనుషులను నిస్సి చెప్పడం ఇంతా అంతా కనికాదు.

ఒక్కొక్క యుగానికి ప్రతీకలుగా నిలిచిన, మానవతనే తొలిని మలిచిన గణధారువు జొమ్ములు వంటి వారిని వారా మూలా తెలిసి, తిరూ దారి అవి, సంధులున్నచోటా యుడాగమాలూ అవీ—అనలే గ్రాంథికమూ మజింత చెవికి ఇంపుగా వినిపించవు.

సత్యభక్త స్వామిజీ రచించిన మరొకటి బుద్ధ హృదయం.

(బుద్ధ హృదయం—సత్యభక్త స్వామి; అనువాదం: కి. వి. రమణారెడ్డి, మారుతి బుక్ డిపో, గుంటూరు, వెల 1.)

బుద్ధుడే స్వయంగా చెప్పుకున్నట్లుగా రచించిన ఈ చిన్న పుస్తకంలో బుద్ధ జీవితంలోని సంఘటనలూ, బుద్ధ బోధనలలోని సారాంశమూ సంగ్రహంగా, సులువుగా తెలిసేట్టుగా విస్తృతమైనది.

• • •

గాంధిజీని గూర్చి తోమాతోలా పుస్తకం ఇంకొకటి.

(గాంధి మహాత్ముడు—తోమాతోలా; అనువాదం: కాటూరి వెంకటేశ్వరరావు, ప్రచురణ: సంస్కృతి ప్రచురణలు, 31, మీరాసాహెబ్ వీధి, మౌంట్‌రోడ్డు, మదరాసు—2, వెల: రు. 1—8—0)

ఒక మహాపురుషుని గూర్చి ఒక మహా రచయిత వ్రాసిన పుస్తకమిది.

తోమాతోలా జగద్విఖ్యాతుడైన రచయిత, మానవతా విశిష్టతకి మహోద్రేకాలను రచించి, జీవితంలోనూ రాక్షస శక్తుల నెదుర్కొని వారికి బలియయిపోయిన మనస్వి, ఏ మూల ఏ మానవ విధ్వంస కార్యక్రమం కొనసాగినా ఎలుగెత్తి ఈసడించిన ఉత్తమ పురుషులలో ఒకడు. ఎక్కడి పరాసుదేశం, ఎక్కడి భారతం—అయినా ఇక్కడి స్వతంత్ర సంగ్రామాన్ని ఆశీర్వదించి అసహ్యావకాశం చేసినవాడు రోమా రోలా.

గాంధిజీ హృదయాన్ని విప్పిచెప్పుటకై ఈ చిన్న పుస్తకంలో ఆయన పూనుకొన్నాడు. సామాన్యతతో మన ఉద్యమంలో అంతర్భాగమైన ఉన్న విశ్వమానవ స్వేచ్ఛా పిపాసకు జేజేలు పెట్టినాడు. అంత గొప్ప మనుషులవాడు గనుకనే అంటాడు:

"తాతోర్జీ గాంధిజీ—మీరు భారత జాతి మాతృకలగు సింధు, గంగా జాహ్నవులవంటివారు. మీ లూరువురి జాహ్నబంధమున ప్రాణశక్తిమయం రెంటిని తోగొంటిని. రాజపారంపర్యపాత మగు ప్రతీచిని, శ్యోతిర్మయం మగు సత్యమునుండి ప్రాచిని, వంగగ్నాన మీరువురు తత్వరధామము నుండి అవతరించితిరి, హింసాద్వేషమునుండి మాగటి కల్పులచే తాల్పవన ఈ భూమిపై ధర్మ బీజములు నల్లి పొందు!"

"నా ధర్మమునకు దేశాతీతము లేదు. ఆ ధర్మమునకు నాకు ప్రబల విశ్వాసమున్నచో నా మాతృదేశ భక్తి పది యతిక్రమించగలదు"—అన్న గాంధిజీ మాటలకు ఉటంకించి తోమాతోలా చేసిన వ్యాఖ్యానం ఇది:—

"మహనీయములుకదా ఈ మాటలు: మనము వర్ణించవున్న సమరకాండకి మాటలే మహాభాష్యములు. ఈ భారత ధర్మాచార్యునకి మాటలే లోకగురుత్వము నర్పించి జగత్కుటుంబకుని (?) జేయుచున్నవి భారతమున ఈ సమరము సర్వమానవ కల్యాణముకొఱకై ప్రవర్తిల్లుచున్నది."

విశిష్ట ప్రతిభ, ఆత్మీయత కానవా కలదాడు గనుక గాంధిజీని చక్కగా అర్థంచేసుకొని, పది మాటలలో మనకొక అపూర్వ మహాపురుషుని సాక్షాత్కరింపజేయగల్గినాడు రచయిత.

అనువాదం చక్కగా నున్నదని చెప్పడం—కాటూరివారు చేసినది గనుక—అనవసరమేమో సైన్సెస్‌ను దర్శన లవడం (41 పుట) పరికాదేమో అనుకుంటాను. మెటఫిజిక్సు దర్శన కార్యులు (ప్రకురణ: సాహిత్య అకాడెమీ పక్షంగా విద్యోదయా పబ్లిషింగ్ హౌస్, కడప) (ప్రతులకు: దేశికవితా మండలి, విజయవాడ—2, వెల రు. 6.)

బుద్ధుని బోధనల సూర్తి, బుద్ధుని జీవితం సూర్తి అనంతంగా త్రిపిటకాదుల మొదలు మొన్నటి ప్రకరణ గ్రంథాలదాకా అనంత నైజ కాముకులను వెలసింది.

కాని, ఈ వాఙ్మయం తొలుత మహాయానం విజృంభించుదాకా పాలిలో ఉండుటవల్లనూ, తర్వాతివన్నీ కేవల దార్శనిక గ్రంథాలై తార్కిక కర్కశ వాక్పరిధాలు కావడం వల్లనూ, తర్వాతి తర్వాతి మతాచారాలు ఆ తొలి మూల గ్రంథాలను ఉటంకించక తానుతానా తామే పొడ్డ మిది అన్నట్టు తమ ఇండక భండదళము అనువుగా నాలుగు మాటలలో చెప్పిన అంశాలే ప్రచురణ కావడం వల్లనూ—ఇంతటి అనేక కారణాంతరాల వల్లనే కావచ్చు, బుద్ధ ప్రబోధిత ధర్మవిధిని అని సుమ్మగా, సుబోధకంగా చెప్పగలవి తక్కువైపోయి, బుద్ధమతానికేవో అపాదించేవే ఎక్కువ వలుపోయినవి.

అలాంటి మూలగ్రంథాలనే మథించి, బుద్ధుని గూర్చి, బుద్ధ బంధకాన్ని గూర్చి అనంతంగా కృషిచేసి ధర్మానంద కోశాంబి అన్నట్టు మహా పండితుడే ఉద్గ్రంథాన్ని నిరచించినారు.

తార్కికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా, తార్కికంగా—అన్ని విధాలుగానూ బౌద్ధమత హృదయం, బుద్ధ హృదయం ఇందులో నిరూపితమైనది.

"జన్మ, జరా, వ్యాధి, మరణముల దుఃఖ కారకములు. అప్రియులతోడి సంయోగము, ప్రియులతోడి వియోగము దుఃఖ కారకము. ఇచ్ఛించిన వస్తువుదొరకకుండుట దుఃఖకారకము. సంక్షేపముగ జెప్పవుదా నాకుగుండుట దుఃఖకారకములే."

అధికారకమైన ఈ ఉద్గ్రంథం, బుద్ధుని బోధనలను తెలుసుకొనుటకు బహుకాలం ఉపయోగపడగలదు.

ఈ గ్రంథాన్ని సాహిత్య అకాడెమీవారు భారత భాషలన్నిటా ప్రచురించ నెంచడం శుభం. పుట్టు పర్తి అనువాదం సరళంగా, సుబోధకంగా, నడిచింది. అచ్చు తప్పులే వీమీ తెలియడుగాని, అనవసరంగా సరళాదికాలూ, సుగాగమాలూ అవీ—అనలే గ్రాంథికమూ మజింత చెవికి ఇంపుగా వినిపించవు.

సత్యభక్త స్వామిజీ రచించిన మరొకటి బుద్ధ హృదయం.

(బుద్ధ హృదయం—సత్యభక్త స్వామి; అనువాదం: కి. వి. రమణారెడ్డి, మారుతి బుక్ డిపో, గుంటూరు, వెల 1.)

బుద్ధుడే స్వయంగా చెప్పుకున్నట్టుగా రచించిన ఈ చిన్న పుస్తకంలో బుద్ధ జీవితంలోని సంఘటనలూ, బుద్ధ బోధనలలోని సారాంశమూ సంగ్రహంగా, సులువుగా తెలిసేట్టుగా విస్తృతమైనది.

• • •

గాంధిజీని గూర్చి తోమాతోలా పుస్తకం ఇంకొకటి.

(గాంధి మహాత్ముడు—తోమాతోలా; అనువాదం: కాటూరి వెంకటేశ్వరరావు, ప్రచురణ: సంస్కృతి ప్రచురణలు, 31, మీరాసాహెబ్ వీధి, మౌంట్‌రోడ్డు, మదరాసు—2, వెల: రు. 1—8—0)

ఒక మహాపురుషుని గూర్చి ఒక మహా రచయిత వ్రాసిన పుస్తకమిది.

తోమాతోలా జగద్విఖ్యాతుడైన రచయిత, మానవతా విశిష్టతకి మహోద్రేకాలను రచించి, జీవితంలోనూ రాక్షస శక్తుల నెదుర్కొని వారికి బలియయిపోయిన మనస్వి, ఏ మూల ఏ మానవ విధ్వంస కార్యక్రమం కొనసాగినా ఎలుగెత్తి ఈసడించిన ఉత్తమ పురుషులలో ఒకడు. ఎక్కడి పరాసుదేశం, ఎక్కడి భారతం—అయినా ఇక్కడి స్వతంత్ర సంగ్రామాన్ని ఆశీర్వదించి అసహ్యావకాశం చేసినవాడు రోమా రోలా.

గాంధిజీ హృదయాన్ని విప్పిచెప్పుటకై ఈ చిన్న పుస్తకంలో ఆయన పూనుకొన్నాడు. సామాన్యతతో మన ఉద్యమంలో అంతర్భాగమైన ఉన్న విశ్వమానవ స్వేచ్ఛా పిపాసకు జేజేలు పెట్టినాడు. అంత గొప్ప మనుషులవాడు గనుకనే అంటాడు:

"తాతోర్జీ గాంధిజీ—మీరు భారత జాతి మాతృకలగు సింధు, గంగా జాహ్నవులవంటివారు. మీ లూరువురి జాహ్నబంధమున ప్రాణశక్తిమయం రెంటిని తోగొంటిని. రాజపారంపర్యపాత మగు ప్రతీచిని, శ్యోతిర్మయం మగు సత్యమునుండి ప్రాచిని, వంగగ్నాన మీరువురు తత్వరధామము నుండి అవతరించితిరి, హింసాద్వేషమునుండి మాగటి కల్పులచే తాల్పవన ఈ భూమిపై ధర్మ బీజములు నల్లి పొందు!"

"నా ధర్మమునకు దేశాతీతము లేదు. ఆ ధర్మమునకు నాకు ప్రబల విశ్వాసమున్నచో నా మాతృదేశ భక్తి పది యతిక్రమించగలదు"—అన్న గాంధిజీ మాటలకు ఉటంకించి తోమాతోలా చేసిన వ్యాఖ్యానం ఇది:—

"మహనీయములుకదా ఈ మాటలు: మనము వర్ణించవున్న సమరకాండకి మాటలే మహాభాష్యములు. ఈ భారత ధర్మాచార్యునకి మాటలే లోకగురుత్వము నర్పించి జగత్కుటుంబకుని (?) జేయుచున్నవి భారతమున ఈ సమరము సర్వమానవ కల్యాణముకొఱకై ప్రవర్తిల్లుచున్నది."

విశిష్ట ప్రతిభ, ఆత్మీయత కానవా కలదాడు గనుక గాంధిజీని చక్కగా అర్థంచేసుకొని, పది మాటలలో మనకొక అపూర్వ మహాపురుషుని సాక్షాత్కరింపజేయగల్గినాడు రచయిత.

అనువాదం చక్కగా నున్నదని చెప్పడం—కాటూరివారు చేసినది గనుక—అనవసరమేమో సైన్సెస్‌ను దర్శన లవడం (41 పుట) పరికాదేమో అనుకుంటాను. మెటఫిజిక్సు దర్శన

హైదరాబాద్ సమీపంలోని రావిర్యాల గ్రామంలో గత 17 వ తేదీన సోషల్ సర్వీసు కో-ఆపరేటివ్ సొసైటీవారు ప్రారంభించిన ప్రసూతి కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

సాహిత్యగోష్ఠి

ఆంధ్ర సాహిత్యంలో రాయబారాల ఘట్టాలు

శ్రీరాముడు సేతువును నిర్మించేశాడు.. సాగరం దాటి తన సైన్యంతో 'సువేల' పర్వతం పక్క విడిశాడు. ఈ విషయం జూశాయగా రావణునికి తెలిసినది. వానర సైన్యాన్ని పరీక్షించుటకు శుక, సారణులను వేగుర నాంద్రదను పంపాడు రావణుడు. వానర వానర సైన్యాన్ని పరీక్షించి వచ్చి 'రాముని యుద్ధముక వేదిరించుటకు వీలుకాదని' శుకుడు, సారణుడు అంతర్గతీకరించారు. సీతమ్మకు శార్దూలాది వారంతా వానర సేనను చూపి వర్ణించుటకు పంపెను. వారు రామునికి నట్టు పడిరి. 'నేను తప్పక రావణుణ్ణి తుంపుతాను, ఈ విషయము నాని తెలుసుకరవు అని వారిని విడిచి పుచ్చాడు. ఈ సంగతిని సెంటుకో రావణుని తెలిగించారు వారు.

రావణుడేమో విభీషణాదులతో రావణాసురుని వృత్తాంతాన్ని సమగ్రంగా తెలుసుకొన్నాడు.

ఇంతలోనే వానర సైన్యాన్ని చూడ్డానికి వచ్చాడు రావణాసురుడు. వానితో యుద్ధంచేసి నుగ్రీవు డప్పుడే వచ్చాడు.

రాముడు అంజనగరం తుమ్మూ వానర సైన్యంతో సమ్మిళితంకొనగా. రాక్షసులూ యుద్ధసైన్య వారు వారు. కడు భారగాశక్తో 'అంక'ను కాపాడుతూనే వున్నారు. రాముడు రాణితో విశారదుడు. అందువలన విభీషణుని సమ్మతితో వానరసంబంధమైన 'అంగదుని' పిలిపించి తన మాటలూగా మధురకరంగా సమ్మాలు చెప్పి, రావణుని వద్దకు రాయబారిగా పంపించాడు.

అంగదుడు తారాదుల వెంట విశారదులు ఆశ్చర్యపడి చూచుచుండగా పొలమ్మపై అప్పన మంటపముక దిగి అతనిని చూచి సింహాసనాధీశుడు—దశకంఠరునితో తనపలే ఎరుపరచుకొంటున్నాడు తిలకించుచుడు!

"వెలువిడి పీ మదబలగ
జేసిన యుర్వును వేయు చేతులన్
నరికి భుజా విజృంభణము
నన్ గడుబేర్చిన జాముదగ్నుపు విల్
విరిచిన రాముబంటు మిన
వే నను జంగదు నత్య గర్వముక్
తెరిపెడ నాల్గవారిదుల
నిన్నటుముంచిన వాలి పుత్రుడన్"

ఇక రమువరుని సందేశాన్ని చిన్న చిన్నవాడు చూచుడు.

"కడిమింబోరికి శూరతం గణక్రి జా
కాదేని వైజేసి వే
గడవం జెచ్చితి దప్పుగాదు మని లం
క రాజ్య మొప్పించి వె
ల్వడి ప్రాణంబులు గావికొంతు మవివా
ప్రంతోక్షముం జొంక వె
త్యుద్ధశ్రేష్ఠం జనుమా విభీషణుకు రా
జిప్పిటికిన్ శరణా"

ఇంతలో శూరతంతక రావుని దృఢ సంకల్పాన్ని, రావణుని మంతనాన్ని విపరిస్తున్నాడు అంగదుడు!

"జనకుడు పన్ని జాతికి వ
క్కణ్ణ జెచ్చిన యుట్టి పొగ
క్కణ్ణి జొకుపలదమూపాక
మంత్రి పదమముగా దశాస్య ఈ
ద్విపులశిరి ముఖజ్వలన
దీర్ఘతరార్చుల నేర్చు విను వీ
తమున కట్టు మెచ్చినవి
ధాతృడు వచ్చిన నెందు జొచ్చినన్"

రాయబారి పల్కులు విపరగానే అంగదీకుడు క్రోధ నిర్మగ్నుడై వీనిని పట్టుకొమ్మని రాక్షస సభలు యొసగినాడు. అతనిని పట్టుటకు జోలు వరాభూతులయారు రాక్షస సేన. రాయబారం పలించలేదు. అంగదుడు ఆకాశ మార్గాన సువేల పర్వతం చేరాడు. తర్వాతి విషయం అందరికీ తెలిసినదే.

తెలుగు రామాయణాల్లో 'భాస్కర రామాయణం' చాలా ప్రసిద్ధమైంది. దీనిలో బాల, కిష్కింధా సుందర కాండములను మల్లికార్జున

(మిగతా 1 వ పేజీలో)

సంగ్రహ ప్రకటనలు

ఉంగరాల జట్టు

ఈ జట్టును మంగళాలకి వంకీలుగా చేయును. తెల్లని, నలుపు, నేరు కొనుక పొగొట్టును. జర్మన్ సైన్సులు ఫీజు రు. 5/—లు. (ప్రొ. M.Sc.గాను, జర్మన్ పొయిట్స్, తలుగు.

సినీతారల ఫొటోలు

మీ అభిమాన సినిమాతారల ఒరిజినల్ ఫొటోలు అందమైన పోజులతో, పి రకముకైన 6 ఒకటికి రు. 3, డజను 1 కి రు. 5. పోస్టేజి అదనం. సినిస్టార్సు ఫొటో డిస్ట్రిబ్యూటర్సు, తణుకు.

ఏజంట్లు కావలెను

టెక్స్‌టైల్స్ విప్రయోగంటేటివులుగా తిరిగేవాళ్లు మంచి రాబడి సంపాదించుకోండి. ఉచిత బహుమతులు అదనం.
Florence Knitting Works, Ludhiana.

జ్యోతిష్యం

ఇదు ప్రశ్నలు వ్రాసి కవరులో వేసి మీ సీలు వేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరులోనే చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—

శ్రీ దేవి ప్రచురణ, తెంగుళూరు—Z.

ప్రకటన

మీ సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మంచిలిపట్నం.

గవర్నమెంటువారి జి. ఇ. డిగ్రీకు సమానముగా రిజిస్టరుయిన కాలేజిగ ఎ. యం. ఇ. పరీక్షకు 3 సంవత్సరములు కోర్సు. గొప్ప విద్యార్థులు గల ఇంజనీర్లు, ప్రొఫెసర్లు యూజమాన్యమున 23—6—58 నుండి ప్రారంభము. కనిష్ఠార్హత ఎం. పి. సి. గ్రూపుతో ఇంటర్ పాస్ కావలెను. వివరములకు 25 న. పై. స్టాంపులతో ప్రిన్సిపాలకు వ్రాయండి.

ఎమ్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., పి. హెచ్.డి., ప్రిన్సిపాల్.

తెలుగు అక్షర గణక్షర పైమ్మాలు,

పిఠాపురం, గుంటూరు జిల్లా.

మీగత ఉద్యోగస్థులకు అర్హతల కలిగిన స్త్రీలు నుండి 5—6—58 లోపల దరఖాస్తులు కోరబడుచున్నవి. అనుభవమునుబట్టి జీతము నిర్ణయింపబడును.

1. కొత్తగా టి.ఇడి., కొత్తగా సెయిన్సుతో (పైమ్మకు కూడ శోధించవలెను)
2. తెలుగు పండిట్ (గ్రేడు—1.

కరస్పాండెంటు.

ప్రకటన

మహారాజా కాలేజి, విజయనగరం

ఈ కాలేజి జూన్ 23 న తెరవబడును. ప్రవేశములు జూన్ 16 నుండి ఆరంభించబడును. దరఖాస్తు ఫారములు రు. 2/లు కాలేజి ఆఫీసులో చెల్లించి లేదా పూర్తి గాని, మనియార్డరు ద్వారా స్వంత అడ్రెసు వ్రాసి 15 న. పై. కవరుతో పంపి గాని ప్రిన్సిపాల్ వద్ద నుండి పొందవచ్చును. దరఖాస్తులు ప్రిన్సిపాలు గారికి 9—6—58 న గాని ఆ తేదీనగాని చేరవలెను. తిగువ తెల్పిన కోర్సులలో ఈ కాలేజి విద్యార్థులు ఇవ్వబడును :

(ఎ) ప్రీ—యూనివర్సిటీ కోర్సు—
పార్టు I ఎ. ఇంగ్లీషు, పార్టు I—(బి) తెలుగు, సంస్కృతం లేక హిందీ.
పార్టు II: (ఎ) శాస్త్రాలు, ఫిజికల్ సైన్సు, లాజిక్.
(బి) శాస్త్రాలు, ఫిజికల్ సైన్స్, మథమాటిక్స్ మరియు అకౌంట్సు.
(సి) ఫిజికల్ సైన్సులు, బయలాజికల్ సైన్సులు ఇండియన్ హిస్టరీ, మరియు సివిక్సు.
(డి) ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్సు, ఎకనమిక్సు మరియు జాగ్రఫీ, బయలాజికల్ సైన్సులు.
(ఇ) ఎకనమిక్సు మరియు జాగ్రఫీ, మథమాటిక్స్ మరియు అకౌంట్సు, శాస్త్రాలు.

(బి) 3 సంవత్సరముల డిగ్రీ కోర్సు :—
బి. ఎ. :—పార్టు I—(1) ఇంగ్లీషు, (II) తెలుగు, సంస్కృతం లేక హిందీ (III) జనరల్ ఎడ్యుకేషన్.
పార్టు (II) హిస్టరీ, ఎకనమిక్సు మరియు పొలిటిక్సు.
బి.ఎస్‌సి. :—పార్టు I—(1) ఇంగ్లీషు, (II) తెలుగు, సంస్కృతం లేక హిందీ (III) జనరల్ ఎడ్యుకేషన్.
పార్టు II— శాస్త్రాలు, ఫిజిక్సు మరియు కెమిస్ట్రీ. బోటనీ, జూలాజీ మరియు కెమిస్ట్రీ, బయాలజీ, శాస్త్రాలు మరియు ఫిజిక్సు, బయాలజీ, ఫిజిక్సు మరియు కెమిస్ట్రీ.
బి. కామ. :—పార్టు I—(1) ఇంగ్లీషు, (II) హిందీ, (III) జనరల్ ఎడ్యుకేషన్,
పార్టు II—గ్రూపు 'ఎ' (1) బిజినెస్ ఆర్గనైజేషన్ (2) మెర్కెంటైల్ లా (ఇండస్ట్రియల్ లాసహా) (3) బుక్ — కీపింగ్ మరియు అకౌంట్సు (4) ఆడ్వాన్సుడు అకౌంటెన్సీ (జనరల్ ప్రిన్సిపల్స్ ఆఫ్ ఆడిటింగ్‌సహా) మరియు (5) కంపెనీ అండ్ ఆడిటింగ్.
(గ్రూపు (బి) (1) ఎకనమిక్ థియరీ (2) మనీ, బ్యాంకింగ్, కరెన్సీ, ఇంటర్నేషనల్ ట్రేడ్ మరియు పబ్లిక్ ఫైనాన్సు (3) ఇండియన్ ఎకనమిక్సు (4) తిగువ పబ్జక్టులలో ఏ ఒకటినాని: ట్రాన్సుపోర్టు, స్టాటిస్టిక్సు, కో—ఆపరేషన్ ఇన్సూరెన్సు, బ్యాంకింగ్ అండ్ కరెన్సీ, సెక్రటేరియల్ ప్రాక్టీసు.
(సి) బి.ఎ. డిగ్రీ కోర్సు :— రెండు సంవత్సరముల డిగ్రీ కోర్సు)
పార్టు I ఇంగ్లీషు, పార్టు (II) తెలుగు, సంస్కృతము లేక హిందీ.
పార్టు III (ఎ) శాస్త్రాలు (మెయిన్)
(బి) కెమిస్ట్రీ (మెయిన్) ఫిజిక్సు (సబ్సిడియరీ)
(సి) ఎకనమిక్సు (మెయిన్), పొలిటిక్సు మరియు హిస్టరీ (సబ్సిడియరీలు)
(డి) బి.కాం. డిగ్రీ కోర్సు :
పార్టు I ఇంగ్లీషు, పార్టు II హిందీ
పార్టు III సర్టిఫికేటు పట్టబడిన సబ్జెక్టులు అ, బాటితో పాటు స్పెషల్ సబ్జెక్టులగ
(ఎ) అకౌంట్స్ అండ్ ఆడిటింగ్ లేక
(బి) ట్రాన్సుపోర్టు.
బి. ఎస్. సి. డిగ్రీ కోర్సు :—
పార్టు I ఇంగ్లీషు.
పార్టు II మెయిన్ సబ్జక్టులు.
(ఎ) శాస్త్రాలు సబ్సిడియరీలు : ఫిజిక్సు మరియు కెమిస్ట్రీ.
(బి) ఫిజిక్సు సబ్సిడియరీ : శాస్త్రాలు మరియు కెమిస్ట్రీ.
(సి) కెమిస్ట్రీ సబ్సిడియరీ : శాస్త్రాలు మరియు ఫిజిక్సు.
(డి) బోటనీ సబ్సిడియరీ : కెమిస్ట్రీ మరియు జూలాజీ.
(ఇ) జూలాజీ సబ్సిడియరీ : కెమిస్ట్రీ మరియు బోటనీ.
(ఎఫ్) బయాలజీ సబ్సిడియరీ : శాస్త్రాలు మరియు ఫిజిక్సు లేక కెమిస్ట్రీ మరియు జూలాజీ.
(ఎస్) బి.ఇ.డి. :—
కోర్సుకు బి.ఇ.డి. ప్రాస్పెక్టసు చూడండి. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసు 50 న. పై. చెల్లించి స్వంత అడ్రెసు వ్రాసిన 15 న. పై. కవరు పంపి ప్రిన్సిపాలు గారి వద్ద నుండి పొందవచ్చును. ప్రవేశముల విషయంలో విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రిన్సిపాల్.

కావలెను

(ఏ విద్యాలయమైనప్పటికి పైమ్మాలు)
తోడు, కుర్రవాల్లు.

1. కొత్తగా ప్రెలిమినరీ (గ్రాడ్యుయేట్లు (ఎలక్ట్ (గ్రాడ్యుయేట్లు మాత్రా పరిగణ్లు, పంపబడును.)
2. ఇష్టపడు మానియర్ కొలంబు పంపబడును (పూర్తి అర్హతగల)

గవర్నమెంటు యింజనీరింగ్ కాలేజీలో డి. ఇ. డిగ్రీ కోర్సులకు ప్రవేశములు

కాకినాడ, అనంతపురములలోని గవర్నమెంటు యింజనీరింగ్ కాలేజీలలో సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్, టెలికమ్యూనికేషన్స్ బ్రాంచీలయందు డి. ఇ. డిగ్రీ కోర్సుకు 1958—59 సంవత్సరానికి ప్రవేశం నిమిత్తం దరఖాస్తులు 15—6—58 లోగా అందుకొనగల కాకినాడ, ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాలుకు పంపవలెను. దరఖాస్తు ఫారములు, చలాను ద్వారా గాని, మనియార్డరు ద్వారాగాని, కాలేజి ఆఫీసులో నగదుగ